# తెలంగాణలో పచ్చదనం పరిఢవిల్లాలి

• ముఖ్యమంత్రి కేసీఆర్ • తుమ్మలూరులో హరితోత్సవం ప్రారంభం • పాల్గొన్న విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



సభావేదికపై సీఎం కేసీఆర్‌తో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి


సీఎం కేసీఆర్‌కు మొక్కను అందజేస్తున్న రంగారెడ్డి జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, చిత్రంలో తీగల కృష్ణారెడ్డి

మహేశ్వరం/కందుకూరు, జూన్ 19: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా సీఎం కేసీఆర్ సోమవారం మండలంలోని తుమ్మలూరు అర్బన్ ఫారెస్టు పార్కులో మొక్కలు నాటి హరితోత్సవాన్ని ప్రారంభించారు.

● సీఎం సభకు అంచనాలకుమించి జనం తరలిరావడంతో సభ సూపర్ సక్సెస్ అయ్యింది.. శ్రీశైలం-హైదరాబాద్ హైవే జనసంద్రంగా మారింది. జై కేసీఆర్.. జైజై కేసీఆర్ అంటూ కార్యకర్తల నినాదాలతో మార్మోగింది.

● రోడ్ల వెంట సీఎం కేసీఆర్‌కు భారీగా స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు.

● సీఎం కేసీఆర్ మధ్యాహ్నం 12 గంటలకు తుమ్మలూరు అర్బన్ ఫారెస్టు పార్కుకు చేరుకున్నారు. అక్కడ 12.05 నిమిషాలకు మొక్కలు నాటి మ్యాక్ ప్రాజెక్టు క్రికెట్ స్టేడియం సభాస్థలికి 12.35 నిమిషాలకు చేరుకున్నారు.

● మొదటగా సీఎస్ శాంతికుమారి హరితహారం ఆవశ్యకతను చదివి వినిపించారు. తర్వాత మంత్రులు, ఇంద్రకరణ్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి మాట్లాడారు.

● మధ్యాహ్నం ఒంటి గంటకు సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ప్రారంభించి 1.22 నిమిషాలకు ముగించారు. 1.30కు హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు.

● సీఎం కేసీఆర్ కందుకూరు మండలంలోని దాసర్లపల్లి గ్రామంలో గతంలో తన పొలం గురించి చెబుతూ తాను పడిన ఇబ్బందులను గుర్తు చేశారు. అదే విధంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచన మేరకు కందుకూరు వరకు మెట్రో రైలు వేయిస్తానని చెప్పడంతో ప్రజలు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.

● సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ప్రజలు ఆద్యంతం ఆసక్తిగా విన్నారు.

● కందుకూరు మండలం నుంచి ప్రజలు వాహనాలపై సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

● కందుకూరును కన్వెన్షన్ జోన్ నుంచి రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలని, కందుకూరులో 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేయాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో సీఎం కేసీఆర్‌కు వినతిపత్రం సమర్పించారు.

● బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

● సభలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మీనర్సింహారెడ్డి, దశరథ ముదిరాజ్, అమరేందర్‌రెడ్డి, యూత్ నాయకులు కార్తిక్, దీక్షిత్‌రెడ్డి, ప్రశాంత్‌చారి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌కు మంత్రి ధన్యవాదాలు



బడంగ్‌పేట: తుమ్మలూరు బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ మహేశ్వరం నియోజకవర్గానికి రూ. 160 కోట్ల నిధులను మంజూరు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి రూ. 160 కోట్లు మంజూరు చేయడం సంతోషకరమైన విషయమని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజల తరుపున సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అన్నారు. తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని కోరారు.


ముఖ్యమంత్రికి జ్ఞాపిక అందజేస్తున్న తుమ్మలూరు సర్పంచ్ మద్ది సురేఖ


సభలో సీఎం కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్ ప్లకార్డులను ప్రదర్శిస్తున్న కార్యకర్తలు


వీఎం హోమ్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన ప్రిన్సిపాల్ ప్రభుదాస్, ఎస్ఐ మాధవరావు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఆర్కేపురం, జూన్ 19 : మొక్కల పెంపకంతోనే మానవుడి మనుగడ సాధ్యమని వీఎం హోమ్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభుదాస్ అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా సోమవారం పాఠశాల ఆవరణలో ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ కోసం కృషి చేయాలన్నారు. నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు మొక్కల పెంపకం చక్కని మార్గమన్నారు. చెట్లను విరివిగా పెంచడం వల్ల వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వీఎం హోమ్ పాఠశాల సూపరింటెండెంట్ లక్ష్మీపార్వతి, సరూర్‌నగర్ ఎస్ఐ మాధవరావు, రమేశ్, భాస్కర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో హరితోత్సవం



హరితహారాన్ని యజ్ఞంలా చేపట్టడంతో రాష్ట్రంలో పచ్చదనం పెరిగిందని టీఎంఆర్ఎస్ సైదాబాద్ బాలురు -1 స్కూల్ ప్రిన్సిపాల్ విద్యాసాగర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పాఠశాల ఆవరణలో హరితోత్సవం నిర్వహించారు. మొక్కలను నాటారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ షేక్ మునీర్, లక్ష్మీప్రియ, స్వాతి, కల్యాణి, ఆర్‌కే రెడ్డి, శివకుమార్, నజాం, ఉమేరా, హరీశ్, సిబ్బంది గౌసుద్దీన్ ఉన్నారు.

- చాదర్‌ఘాట్, జూన్ 19

## ముచ్చర్లలో ఆశ్రమాన్ని ప్రారంభించిన మంత్రి


ముచ్చర్లలో నరసిదాస్ మహారాజ్ ఆశ్రమాన్ని ప్రారంభిస్తున్న విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, జూన్ 19 : మండలంలోని ముచ్చర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సద్గురు నరసిదాస్ మహారాజ్ ఆశ్రమాన్ని సోమవారం మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆశ్రమ నిర్వాహకులు సమాజానికి అవసరమైన పనులను చేపట్టాలని సూచించారు. గ్రామంలో ఆశ్రమం ఏర్పాటు చేయడం పట్ల ఫౌండర్ ట్రస్టీ జ్ఞానేశ్వర్‌ను అభినందించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ చైర్మన్ సురేందర్‌రెడ్డి.పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు రాంచంద్రారెడ్డి, భూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాస నర్సింహ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, వెంకట్‌రాంరెడ్డి, పెద్ద నర్సింహ, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు



మహేశ్వరం నియోజకవర్గంలోని తుమ్మలూరులో సోమవారం జరిగిన సీఎం కేసీఆర్ బహిరంగ సభకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. వారిలో జల్‌పల్లి మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుడు సూరెడ్డి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు అఫ్జల్, లక్ష్మీనారాయణ, శంకర్, భాషమ్మ, శంషోద్దీన్, నాయకులు ఇక్బాల్ బిన్ ఖలీఫా, యూసుఫ్ పటేల్, జనార్దన్, జహంగీర్, నిరంజన్, నాగేశ్ ముదిరాజ్, అర్జున్, మారుతి, బర్కత్ అలీ, సయ్యద్ హుస్సేన్, ఇద్రీశ్ తదితరులు ఉన్నారు.

– పహాడీషరీఫ్, జూన్ 19

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆర్కేపురం, జూన్ 19 : మన్సూరాబాద్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సరూర్‌నగర్ డీఈ రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మన్సూరాబాద్, భవానీనగర్, మధురానగర్, ఆగమయ్య కాలనీ, అనితానగర్, మల్లికార్జున్‌నగర్, వివేకానందనగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు.

## విద్యుదాఘాతంతో అగ్ని ప్రమాదం

● సకాలంలో స్పందించిన ఫైర్ సిబ్బంది


మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

మలక్‌పేట, జూన్ 19 : సైదాబాద్ ఎస్‌బీహెచ్ – సీ కాలనీలోని సముదర ఎన్‌క్లేవ్ – ఏ బ్లాక్ ఐదో అంతస్తులో విద్యుదాఘాతంతో సోమవారం అగ్ని ప్రమాదం సంభవించింది. అపార్ట్‌మెంట్ వాసులు వెంటనే ఫైర్ స్టేషన్, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న డీఆర్ఎస్ టీం, పోలీసులతోపాటు ఫైరింజన్‌తో చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. సకాలంలో స్పందించి మంటలను ఆర్పివేయటంతో పెద్దగా ఆస్తి నష్టం వాటిల్ల లేదని అపార్ట్‌మెంట్ వాసులు, అధికారులు తెలిపారు.